గౌరవ వందనం స్వీకరిస్తున్న మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద

ప్రజల ఆకాంక్షల మేరకు ప్రజాపాలన

● రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద

పెద్దపల్లి , సెప్టెంబర్17: రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యం దిశగా ప్రజాపాలన సాగిస్తుందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో సోమవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం నిర్వహించారు. వేడుకలకు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ హాజరయ్యారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకావిష్కరణ చేశారు. తెలంగాణ అమరవీరులను స్మరించుకున్నారు. కార్యక్రమంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్, అదనపు కలెక్టర్లు జే అరుణశ్రీ, జీవీ శ్యాం ప్రసాద్ లాల్, డీసీపీ ఎం చేతన, మహిళా కమిషన్ సభ్యురాలు కటారి రేవతిరావు, పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, ఏసీపీ గజ్జి కృష్ణ, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.

తటపటాయించిన మైక్...

కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజాపాలన వేడుకల్లో మహిళా కమిషనన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద మాట్లాడుతుండగా మైక్ తటపటాయించింది. ప్రసంగం స్పష్టంగా వినబడకపోవటంతో ఆమె ఒకింత అసహానికి లోనైనట్లు కన్పించింది.

జిల్లాలో ప్రజాపాలన దినోత్సవం

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్ : జిల్లాలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లిలోని జడ్పీ కార్యాలయంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష జాతీయ జెండా ఆవిష్కరించారు. పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి, ఏఎంసీలో డీఎంవో పీ ప్రవీణ్‌కుమార్, ప్రభుత్వ కార్యాలయాల్లో అయా శాఖల అధికారులు జెండా ఎగరవేశారు.

పెద్ద నగరాలకు ధీటుగా రామగుండం అభివృద్ధి

రామగుండంను పెద్ద నగరాలకు ధీటుగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్ బంగి అనిల్‌కుమార్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ సీ.హెచ్ శ్రీకాంత్, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, ముస్తఫా, నాయకులు పాతపెల్లి ఎల్లయ్య, అడ్డాల రామస్వామి, కార్పొరేషన్ ఈఈ రామన్, ఎగ్జామినర్ వేణు మాధవరెడ్డి, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

కమిషనరేట్‌లో...

జెండా వందనం చేస్తున్న సీపీ శ్రీనివాస్, అధికారులు

ప్రజా పాలన దినోత్సవాన్ని రామగుండం పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సీపీ ఎం శ్రీనివాస్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఇక్కడ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ రాజు, స్పెషల్ బ్రాంచీ ఏసీపీ సురేంద్ర, ఆర్ఐ దామోదర్, ఆర్ఎస్ఐ శ్రావణి, వెంకట్, సీపీఓ సిబ్బంది ఉన్నారు.

కోతకు గురైన రోడ్డు

ప్రమాదకరంగా రోడ్డు

సుల్తానాబాద్‌రూరల్, సెప్టెంబర్ 17: మండలంలోని నీరుకుళ్ల నుంచి మానేరు వాగుకు వెళ్లే రోడ్డు నెల క్రితం కురిసిన భారీ వర్షాలకు కోతకు గురైంది. ఈ రోడ్డు గుండా పెద్దపల్లి నుంచి కరీంనగర్‌కు ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డు కోతకు గురై ప్రమాదకరంగా మారడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఏ కొంచెం అదుపు తప్పినా ప్రాణాలకు ముప్పు తప్పేలా లేదని ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతు చేయించాలని గ్రామస్తులు, ప్రయాణికులు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి సునీతను వివరణ కోరగా జీపీలో నిధులు లేవన్నారు. తమ పరిధి కాదని, అయినా రెండు రోజుల్లో మరమ్మతు చేయించడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. ఈరోడ్డు ఆర్ అండ్ బీ పరిధిలో ఉందని గ్రామ ప్రత్యేక అధికారి సతీశ్ తెలిపారు. త్వరలో మరమ్మతు చేయించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

కొత్తపల్లి పాఠశాలను సందర్శించిన ఇన్‌చార్జి డీఈవో

పెద్దపల్లి రూరల్, సెప్టెంబర్ 17: పెద్దపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఇన్‌చార్జి జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు జరుగుతున్న విద్యాబోధన, పాఠశాల స్థితిగతులను ఉపాధ్యాయులను, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పీఎం షేక్, ప్రదానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడి వేడుకల్లో మాజీ మంత్రి

ధర్మారం,సెప్టెంబర్17: ధర్మారం మండల కేంద్రంలో కేక్ అండ్ బేక్స్ బేకరిలో మంగళవారం రాత్రి బీఆర్ఎస్ సోషల్ మీడియా మండలాధ్యక్షుడు దేవి నళినీకాంత్ బర్త్‌డే వేడుక జరిగింది. రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరై కేక్ తినిపించి ఆశీర్వదించారు. అనంతరం పార్టి నాయకులు హాజరై ఆయనకు బర్త్‌డే శుభాకాంక్షలు తెలిపారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

ధర్మారం,సెప్టెంబర్7: నంది మేడారం గ్రామానికి చెందిన గోనె మల్లేశం ఇటీవల ఆత్మహత్య చేసుకున్నాడు. ధర్మారం లయన్స్ క్లబ్ సభ్యులు స్పందించి విరాళాలు పోగు చేశారు. మంగళవారం బాధిత కుటుంబానికి రూ.7,700, 50 కిలోల బియ్యం క్లబ్ అధ్యక్షుడు తలమక్కి రవీందర్ శెట్టి అందజేశారు. సీనియర్ క్లబ్ సభ్యులు డాక్టర్ కె శ్రీనివాస్,ఇప్ప మల్లేశం, సెక్ర టరీ అబ్దుల్ ముజాహిద్, ట్రెజరర్ కట్ట రమేష్,ఫాస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ మునీందర్ రెడ్డి, సభ్యులు రవి, చంద్రకాంత్ రెడ్డి ,గోనె దేవయ్య,అక్కనపల్లి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌కు జ్ఞాపిక అందజేత

పెద్దపల్లి రూరల్, సెప్టెంబర్ 17: పెద్దపల్లికి వచ్చిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద ఆంజనేయులుగౌడ్ దంపతులను కొత్తపల్లి గ్రామానికి చెందిన స్వామి వివేకానంద యూత్ సామాజిక కార్యకర్త మర్యాద పూర్వకంగా కలిశారు. ఈమేరకు పెద్దపల్లిలో శారద దంపతులను కలిసిన సదానందం వారి కుటుంబసభ్యుల ఫోటోతో కూడిన జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పలువురు స్థానిక యూత్ నాయకులు ఉన్నారు.

సింగరేణిలో రాజకీయ జోక్యం తగదు

గోదావరిఖని, సెప్టెంబర్ 17: మంత్రులు, ఎమ్మెల్యేలతో సింగరేణి సంస్థ మనుగడ ప్రమాదకరంగా మారిందని, సింగరేణిలో రాజకీయ జోక్యం తగదని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంస్థ నిబంధనలకు విరుద్ధంగా పనిచేయాలని అధికారులపై కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు ఒత్తిడి తీసుకువస్తున్నట్లు ఆరోపించారు. వ్యక్తిగత పనులకు అధికారులపై వేటు వేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. గత పాతికేళ్లుగా సింగరేణి స్పోర్ట్స్ కో ఆర్డినేటర్‌గా గెలిచిన కార్మిక సంఘం సూచన మేరకు నియమించగా ప్రస్తుతం ఎమ్మెల్యేల సిఫారసు లేఖలు ఇవ్వడం దేనికి సంకేతం అని ఆయన ప్రశ్నించారు. మెడికల్ బోర్డులో భారీ ఎత్తున అవినీతి జరుగుతోందని, అధికారుల పోస్టింగ్, కార్మికుల క్వార్టర్ల కేటాయింపులో కూడ ప్రజాప్రతినిధుల జోక్యం పెరిగిపోయిందన్నారు. సంస్థ సీఎస్ఆర్ నిధులు దుర్వినియోగం జరగుతున్నట్లు తెలిపారు. ఇటీవల కాలంలో సింగరేణి చేపడుతున్న ప్రతి పనిలో ప్రజాప్రతినిధుల జోక్యంతో వలస అధికారులు స్వతంత్రంగా నిర్భయంగా సంస్థ కోసం పనిచేయడం పనిచేయ్యలేకపోతున్నట్లు తెలిపారు. సంస్థ మనుగడ కోసం ప్రజాప్రతినిధుల నుంచి కాపాడుకోవడానికి కార్మికులు నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఆర్జీ-1లో వార్షిక క్రీడలు ప్రారంభం

గోదావరిఖని, సెప్టెంబర్ 17: సింగరేణి జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో మంగళవారం సింగరేణి ఆర్జీ-1 ఏరియా వర్క్ ఫీపుల్స్ స్పోర్ట్సు అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వార్షిక క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. జీడీకే 11గని గ్రూప్ ఏజెంట్ చిలుక శ్రీనివాస్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ చీఫ్ కోఆర్డినేటర్, పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు పోటీలను ప్రారంభించారు. ఇక్కడ ఆర్జీ-1 స్పోర్ట్సు అండ్ గేమ్స్ కార్యదర్శి బంగారు సారంగపాణి, ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోషం, సీఎంఓఏఐ ప్రతినిధి క్రాంతికుమార్, ఏరియా ఇంజినీర్ దాసరి వెంకటేశ్వర్‌రావు, ఏజీ ఎంఐఈడి ఆంజనేయులు, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, సూపర్‌వైజర్ రమేశ్, స్పోర్ట్సు కో ఆర్డినేటర్ సంతోష్‌రెడ్డి, కోచ్‌లు ఉన్నారు.

ఖని ప్రభుత్వ దవాఖానలో 23మంది వైద్యులు

పెద్దపల్లి/ఫర్టిలైజర్‌సిటీ, సెప్టెంబర్ 17: గోదావరిఖని ప్రభుత్వ జనరల్ దవాఖాన, మెడికల్ కళాశాలలో మంగళవారం 23మంది వైద్యులు కాంట్రాక్ట్ పద్ధతిలో కొత్తగా విధుల్లో చేరినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. గత నెల ఆగస్టులో మెడికల్ కళాశాలలో నిర్వహించిన వాక్‌ఇన్ ఇంటర్వ్యూలో 36మందిని ఎంపిక చేయగా 23మంది వైద్యులు విధుల్లో చేరినట్లు వివరించారు. అసోసియేట్ ప్రొఫెసర్, 11మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, నలుగురు సీనియర్ రెసిడెంట్, ఏడుగురు డ్యూటీ మెడికల్ అధికారులుగా విధుల్లో ఉన్నట్లు కలెక్టర్ వెల్లడించారు.



ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల

దీక 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మల్లికార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్	ఐనాక్స్ - బంజారాహిల్స్	ఏపీ ప్ల్యెర్ - ఉప్పల్
పీవీఆర్ - ఆర్.కె - బంజారాహిల్స్	జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ	ఎం.జె.ఆర్ - నారపల్లి
పీవీఆర్ - పెంట్లహౌస్ - పంజాగుట్ట	ఎం.పి.మాల్ - కాచిగూడ	జీపీఆర్ - కూకట్‌పల్లి
పీవీఆర్ - ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	పత్వవెక్షిప్ మాల్ - కవాడిగూడ	ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
పీవీఆర్ - నెక్షప్ మాల్ - కూకట్‌పల్లి	అశోక ఎ/సి - వై.జంక్షన్	ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
పీవీఆర్ - గలేరియా - పంజాగుట్ట	PRISM మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
పీవీఆర్ - పీవీఆర్ - ఎర్రమంజిల్	మీరజ్ పీవీమాస్ - దిల్‌సుఖ్‌నగర్	ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
పీవీఆర్ - పీవీఆర్ - మూసారంబాగ్	మీరజ్ పీవీమాస్ - ఐదీఎల్	ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
పీవీఆర్ - ప్రెస్టేజ్ ఫ్లైమ్ - గచ్చిబౌలి	మీరజ్ పీవీమాస్ - చందానగర్	ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
పీవీఆర్ - ఐకాన్ - హైటెక్ సిటీ	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
పీవీఆర్ - ATRIUM మాల్ - గచ్చిబౌలి	లక్ష్మీసరసింహ - మియాపూర్	ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
Cinepolis - లులు మాల్ - కూకట్‌పల్లి	ఎఎంఆర్ - మౌలాలి	ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
Cinepolis - CCPL - మల్కాజ్‌గిరి	మూవీటైమ్ - ప్లాటినమ్ - అమీర్‌పేట	ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
Cinepolis - డి.ఎస్.ఎల్ - ఉప్పల్	మూవీటైమ్ - ప్లాటినమ్ - గచ్చిబౌలి	ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
Cinepolis - మంత్రామాల్ - అత్తాపూర్	మూవీటైమ్ - ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్	ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
ఏషియన్ - ఏ.ఎం.బీ - గచ్చిబౌలి	మూవీటైమ్ - ప్లాటినమ్ - గచ్చిబౌలి	ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
ఏషియన్ - ఏ.ఎం.బీ - గచ్చిబౌలి	మూవీటైమ్ - ప్లాటినమ్ - అమీర్‌పేట